జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..


జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 8-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 332 పేజీలు: 4 వెల : రూ.7


## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతికి..
# బాధ్యులెవరు?



* పరీక్ష పత్రాలు తెచ్చేందుకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిని విజయవాడ పంపిన నర్సింగ్ అధికారులు
* పేపర్లను బస్సులో తెస్తుండగా గన్నవరం వద్ద కిశోర్ అస్వస్థత
* ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
* ఉద్యోగంలో చేరిన మూడు నెలలకే మృత్యువాత
* కన్నీరుమున్నీరవుతున్న తల్లి
* రిమ్స్‌లో కలకలం
* ఆందోళన వ్యక్తం చేసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

**శ్రీకాకుళం క్రైం, మే 7 (వార్త):** శ్రీకాకుళం రిమ్స్ నర్సింగ్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్‌గా పనిచేస్తున్న గౌడ కిషోర్(23) బుధవారం మృతి చెందాడు. ఉద్యోగంలో చేరిన మూడు నెలలకే మృతి చెందడంతో తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. తనకు దిక్కు లేకుండా పోయిందని ఆ మాతృమూర్తి విలపించింది. కళాశాల యాజమాన్యం తీరు వల్లే చనిపోయాడని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యకలాపాలకు రెగ్యులర్ ఉద్యోగులను పంపించకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నిబంధనలకు వ్యతిరేకంగా పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిశోర్ మృతి చెందగా అతని మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు సైతం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పంపించేందుకు నర్సింగ్ కళాశాల అధికారులు ఆదేశించగా కొందరు వెళ్లేందుకు ముందుకురాలేదు. దీంతో చివరకు రెగ్యులర్ సిబ్బందిని అంబులెన్స్‌లో పంపించారు. కాగా, జి.కిశోర్ రిమ్స్ నర్సింగ్ కళాశాలలో ల్యాబ్ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయనను మంగళవారం సాయంత్రం విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి మరో రెండు మూడు రోజుల్లో నర్సింగ్ కళాశాలలో జరిగే పరీక్షలకు సంబంధించి పరీక్షా పత్రాలు తీసుకువచ్చేందుకు పంపించారు. రెగ్యులర్ ఉద్యోగులు వెళ్లాల్సివుండగా, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని సంబంధిత అధికారులు పంపించారు. కిశోర్ వెళ్లేందుకు అసక్తి కనబరచకపోవడంతో బలవంతంగా పంపించారని తోటి సిబ్బంది చెబుతున్నారు. బుధవారం పరీక్షా పేపర్లను తీసుకుని తిరిగి బస్సులో వస్తుండగా గన్నవరం వద్ద బస్సులో అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతడిని సమీప ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కిశోర్ తండ్రి ఇటీవలే మృతి చెందగా తల్లి ఉంది. ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు కిశోర్ ఆధారం. కిశోర్ మృతి చనిపోవడంతో ఆ తల్లి కన్నీరుమున్నీరవుతోంది.




**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంటే అంత చులకనా..**

రిమ్స్‌లో, నర్సింగ్, మెడికల్ కళాశాలలో రెగ్యులర్ సిబ్బంది కన్నా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన ఎక్కువమంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతోనే అన్ని రకాల పనులను రెగ్యులర్ ఉద్యోగులు చేయిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఎవరైనా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదురుతిరిగితే ఉద్యోగం అవసరం లేదా అంటూ బెదిరింపులకు దిగుతున్నారు. అంతేగాకుండా జీతాలు నిలుపుదల చేస్తామని అనడంతో వారు తప్పనిసరి పరిస్థితుల్లో ఒత్తిడికి గురవుతూ చెప్పిన పని చేయక తప్పడం లేదని కొందరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు. రెగ్యులర్ సిబ్బందితో సమానంగా పనిచేస్తున్నా సరైన గుర్తింపు ఉండడం లేదని తప్పరిసరి పరిస్థితుల్లో తలదించుకుని పనిచేయాల్సివస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కిశోర్ మృతి చెందడంతో తోటి ఉద్యోగులు, సహచరులు ఆవేదనకు గురయ్యారు.

# డబుల్ మర్డర్

* కోటబొమ్మాళి, ఇప్పిలిలో ఇద్దరి హత్య
* అనుమానంతో ఒకరు, ఘర్షణ పడ్డాడని మరొకరు
* ఒకే రోజు రెండు ఘటనలు
* ఉలిక్కి పడిన సిక్కోలు



**శ్రీకాకుళం క్రైం, మే 7 (వార్త):** జిల్లాలో రెండు హత్యలు సంచలనం సృష్టించింది. కోటబొమ్మాళిలో భార్యను భర్త హత్య చేయగా, శ్రీకాకుళం మండలం ఇప్పిలిలో ఓ వృద్ధుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. వివరాల్లోకి వెళితే.. సంతబొమ్మాళి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన నర్శిపురం తిరుపతిరావు, లక్ష్మి కోటబొమ్మాళి విద్యుత్ నగర్‌లో నివాసముంటున్నారు. లక్ష్మీ కోటబొమ్మాళిలో హర్షిణి బ్యూటీ పార్లర్ అండ్ లేడీస్ కార్నర్‌ను నిర్వహిస్తోంది. ఆమె భర్త తిరుపతి రావు కేబుల్ ఆపరేటర్. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరగడంతో కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. తన మధ్య గొడవకు కోటబొమ్మాళికి చెందిన ఓ కానిస్టేబులే కారణమని, దీనిపై దర్యాప్తు చేపట్టాలని నిందితుడు శ్రీనివాసరావు పోలీసులకు సైతం గతంలో ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో భార్య లక్ష్మి బ్యూటీ పార్లర్ లో ఉండగా భర్త తిరుపతిరావు నేరుగా కత్తితో వెళ్లి ఆమె పీకను కోసి ముఖంపై దాడి చేసి అక్కడ నుంచి పారిపోయాడు. రక్తపు మడుగులో ఉన్న లక్ష్మిని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కోటబొమ్మాళి పోలీసులు అక్కడికి చేరు కున్నారు. నిందితుడైన శ్రీనివాసరావు కోసం పోలీసులు గాలించగా ఓ మద్యం దుకాణం వద్ద పట్టు బడినట్టు తెలిసింది. ఇన్‌చార్జి సీఐ ఎ.విజయ్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే శ్రీకాకుళం రూరల్ మండలంలోని ఇప్పిలి గ్రామంలో కరణం నర్సింగరావు (63) అనే వృద్ధుడు హత్యకు గురయ్యాడు. మంగళవారం రాత్రి తన ఇంటి మేడపై నిద్రిస్తున్న ఆయన్ను కొట్టి చంపేశారు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు నిద్ర లేచి చూడగా నర్సింగరావు రక్తపు మడుగులో కనిపించాడు. వెంటనే వారు రూరల్ పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్ఐ కె.రాము తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే నర్సింగరావుకు తన ఇంటి ఎదురుగా ఉన్న రమణకు మంగళవారం రాత్రి ఘర్షణ జరిగింది. దీంతో అతనే చంపివుంటాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రమణ పరారీలో ఉండడంతో ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎచ్చెర్ల మండలం జీరుపాలెంలో వద్ద రమణను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.



## అంగన్‌వాడీల సమ్మె నోటీసు



**పలాస, మే 7(వార్త) :** పలాస ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం ఈనెల 20 దేశ వ్యాప్తంగా సమ్మెలో భాగంగా పలాస ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఓ పార్వతికు అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె నోటీసును అందజేశారు. సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఆర్.అప్పల నరసమ్మ, జయలక్ష్మి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**పాతపట్నం, మే 7(వార్త) :** పాతపట్నంలోని ఎంఆర్‌సి భవనంలో గల భవిత సెంటర్లోని దివ్యాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష నుంచి మంజూరైన ట్రై సైకిళ్లను శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలను మంత్రి లోకేష్ రూపకల్పన చేస్తున్నారన్నారు. దివ్యాంగ పిల్లలుకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ సంకల్పం విజయవంతానికి అధికారులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో



ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## శివరాంపురం రోడ్డుకు మహర్దశ



**పాతపట్నం, మే 7(వార్త) :** పాతపట్నం మండలంలో గల కొరసవాడ గ్రామం నుంచి శివరాంపురం రోడ్డు వరకు రూ.70 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయుకులు, కార్య కర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గున్నారు..

# యాక్సిస్ ఒప్పందం రద్దు చేయాలి : కృష్ణదాస్





**శ్రీకాకుళం, మే 7(వార్త) :** విద్యుత్ కొనుగోలు పేరుతో ప్రజలపై అదనపు భారం మోపేలా కుదుర్చుకున్న యాక్సిస్ ఎనర్జీ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన ట్రూ-అప్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఎ వంటి వాటితో సామాన్యులు తీవ్రంగా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఊరట కల్పించాల్సిన సమయంలో, కేవలం కొందరికి లాభం కలిగించే విధంగా యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అడ్డగోలుగా ఒప్పందం కుదుర్చుకోవడం దారుణమని పేర్కొన్నారు. గతంలో తిరస్కరించిన ఈ ఒప్పందాన్ని ఇప్పుడు పునరుజ్జీవింపచేయడం వెనుక ఎవరికో మేలు చేయాలనే దురుద్దేశమే ఉందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సోలార్ విద్యుత్ ధరలు పడిపోతున్నా, 25 ఏళ్ల పాటు యూనిట్‌కు రూ.4.60 చెల్లించే ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ.14 వేల కోట్లకు పైగా అదనపు భారం పడనుందని ధర్మాన హెచ్చరించారు. దీనిని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాల్సి ఉంటుందని తెలిపారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, అన్ని రకాల అదనపు ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. ప్రజల సంక్షేమానికి ఇప్పుడు ప్రాధాన్యత ఇచ్చే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఈ వివాదాస్పద ఒప్పందాలపై పోరాటాన్ని ముమ్మరం చేయనుందని ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు.

## రూ.1.63 లక్షల ఆర్థిక సాయం



**పలాస, మే 7(వార్త):** బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన వైశ్యురాజు మణి 15 రోజుల క్రితం ద్విచక్ర వాహనం పై సోంపేట మండలం బారువ బీచ్ ఫెస్టివల్ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకా కుళంలో చికిత్స పొందుతున్న వైశ్యురాజు మణికు నయమం చేసేందుకు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో మణికు సహాయం చేయాలి, కుటుంబ సభ్యులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉన్న హెల్పింగ్ వారియర్స్ బృందం ముందుకు వచ్చి లక్ష 13,500 లు, గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మందికి కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచామని చెప్పారు. కార్యక్రమంలో ఎల్.వేణు గోపాల్, ఎస్ నరేష్, ఆర్ జే ఈశ్వర్, పి.కార్తిక్, కె.అబి పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి సాధ్యం

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, మే 7 (వార్త):** ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే రహదారి సౌకర్యం ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస మున్సిపాలిటీలో రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రహదారిపై ప్రత్యేక దృష్టి సారించామని, పలాస మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిదిటమే మా లక్ష్యమని ఆమె తెలిపారు. రహదారి సౌకర్యం ఉంటేనే ఏ ప్రాంతమైన అభివృద్ధి సాధ్యమని, గత ప్రభుత్వ హయములో రహదారులు నిరారాధనకు గురయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తహదారులపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు,



కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, గూరిటి సూర్యనారాయణ, టిడిపి నాయకులు నరేంద్ర కుమార్, లోడగల కామేశ్వరరావు, కొండే నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు





**పలాస, మే 7(వార్త) :** దేశవ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి అన్నారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ గణపతి, యూనియన్ నాయకులు యం రవి, కె వెంకట్ మాట్లాడుతూ లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కాంటాక్ట్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్ అయిన, చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అప్ కాస్ రద్దు చేస్తే ప్రయివేట్ ఏజెన్సీ లకు ఇవ్వొద్దని, గత సమ్మె కాలపు ఒప్పంధాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మె జరుగుతుందని, ఈ సమ్మె జయప్రధానికి కార్మికవర్గం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కె భాస్కరరావు, యస్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సిరిమాను ఉత్సవాలు ప్రారంభం

**శ్రీకాకుళం, మే 7(వార్త):** అమ్మవార్ల ఉత్సవాల్లో భాగంగా బుధవారం దండి వారి ఇంటి నుంచి బయలుదేరి దుర్గమ్మ అమ్మవారి ఆలయానికి పాత శ్రీకాకుళం ప్రజలు, సిరిమాను కమిటీ సభ్యులు డప్పులతో వెళ్ళి దుర్గమ్మ అమ్మవారికి ఉపవాసం చెప్పడంతో పాటు ఎనుబోతుకి కూడా పూజలు నిర్వహించారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు 6 గంటల వరకు దుర్గమ్మ అమ్మవారి దేవర కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వహకులు చెప్పారు. కార్యక్రమంలో డి పి దేవ్, డా.శివప్రసాద్, ఎల్.రామలింగేశ్వరస్వామి, మావూరు శేఖర్, నక్క శంకరరావు, కల్లేపల్లి సోంబాబు, దేశెల్ల గోవింద మల్లిబాబు పాల్గొన్నారు.



# కళల పరిరక్షణకు కళావేదిక కృషి



**మందస, మే 7(వార్త):** జానపద కళలు మరుగున పడిపోతున్నాయని, వీటిని పరిరక్షణకు సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక శయశక్తులా కృషి చేస్తుందని వ్యవస్థాపకుడు మల్లేన దేవరాజు అన్నారు. సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక వ్యవస్థాపకుడు మల్లేన దేవరాజు, రాపాక ధనరాజు అధ్యక్షతన కార్యవర్గం సభ్యులతో ఘనవిజయాలు సాధిస్తూ... ఆరు సంవత్సరములు పూర్తి చేసుకొని సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఏడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ప్రోటోకాల్ ప్రకారం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముందుగా కార్యవర్గం చేసిన సేవలకు వారిని అభినందిస్తూ.. కొత్తకార్యవర్గానికి స్వాగతం పలికారు. సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక నూతన కార్యవర్గం అధ్యక్షునిగా మామిడి కృష్ణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా లబ్బ రుద్రయ్య, కోశాధికారిగా గొరకల లోకేశ్వరరావు, గౌరవ అధ్యక్షునిగా డాక్టర్ కుమార్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా దాసరి తాతారావు, ఉప అధ్యక్షులుగా తామాడ ప్రదీప్, మడియా వాసు,జాయింట్ సెక్రటరీగా మామిడి గణపతి, చెల్లూరు నీలకంఠం, ప్రచార కార్యదర్శిగా పుక్కళ్ళ రాజేంద్ర, గేదెల తులసి,ముఖ్య సలహాదారులుగా కుత్తుమ వినోద్, రాపాక ధనరాజు, బత్తిని రామారావు, బొడ్డు గాంధీ, దున్న రామారావుఎన్నికయ్యారు. మహిళ ప్రతినిధిగా మడియా ఈశ్వరమ్మ, కోఆర్డినేటర్స్ గా శివంగి వాసు, కొండే హరికృష్ణ, తామాడ లక్ష్మీనారాయణ, రత్నాల బీమారావులతో పాటు మరో ఇరవై మంది కార్యవర్గ సభ్యులతో ఎంపిక చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## దివ్యాంగ అభ్యరులకు డీఎస్సీకి ఉచిత శిక్షణ

**శ్రీకాకుళం, మే 7(వార్త) :** జిల్లాలో దివ్యాంగులైన అభ్యర్థుల కోసం ఉచిత మెగా డీఎస్సీ క్రాష్ కోర్సు శిక్షణను విజయవాడలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభా వంతుల శాఖ సహాయ సంచాలకులు కె.కవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల కోసం ఈ శిక్షణను ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ కోర్సుకు ధరఖాస్తులు ఈ నెల 11వ తేదీ వరకు స్వీకరించబడునని,అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా mdfc.apefss.in వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తు చేసుకొనవచ్చున్నారు. కనీసం 40% శాతం వికలాంగత్వం ఉన్నవారు మాత్రమే అర్హులని వివరించారు. శిక్షణ కొరకు ఎంపిక టెట్ స్కోర్ ఆధారంగా జరగనుందని, ఎంపికైన అభ్యర్థులకు ప్రత్యేక బోధనా పద్ధతుల్లో శిక్షణా, స్టడీ మెటీరియల్, ఉచిత భోజనం, మరియు వసతి సౌకర్యాలు కల్పించబడుతుందన్నారు. జిల్లాలోని దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకొని మీ యొక్క భవిష్యత్తును మెరుగుపరచుకొనవలసినదిగా ఆమె కోరారు.



## కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**శ్రీకాకుళం, మే 7(వార్త):** సింగుపురంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే శంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అన్నారు. మూడు నెలల శిక్షణ తర్వాత ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తామన్నారు. అనంతరం మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చున్నారు. రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించ నున్నారు. కార్యక్రమంలో మహిళలు, కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆర్థిక సాయం



**పలాస, మే 7(వార్త) :** పలాస మండలం గురుదాసుపురం గ్రామానికి చెందిన బురగాపు సూర్యం బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో మీరు ఇచ్చిన ఆధర అభిమానం భరోసా నమ్మకం అ కుటుంబానికి అండగా నిలబడే గొప్ప కార్యక్రమం మీ అందరూ చేసి వారికి వెన్నుదన్నుగా నిలిచి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగించిన జిల్లాలో మీరందరూ ధన రూపేనా మీకు తోచిన సాయం చేసే ప్రతి ఒక్క సోదరుడికి సంఘ నాయకులకు సామాజిక స్పృహ ఉన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేస్తూ ఈ మొత్తాన్ని అరవై వేల ఎనిమిది వందల రూపాయలు ని సూర్యంకి కిమ్స్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న సందర్భంలో అక్కడకు వెళ్లి వాళ్ళని ఓదార్చి ఈ మొత్తాన్ని వాళ్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు సింహాద్రి ధనుంజయ ఆచారి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ షణ్ముఖరావు ఆచారి పలువురు సంఘ నాయకులు కుటుంబ సభ్యులు హాజరై విజయవంతం చేశారు.

## సమ్మెకు సహకరించాలి




**పలాస, మే 7(వార్త) :** దేశ వ్యాప్తంగా సమ్మె విజయవంతానికి సహకరించాలని పలాస పిసిఎంఎ (పలాస జీడి పరిశ్రమల సంఘం) అధ్యక్షుడు మల్లా శ్రీనివాసరావుకు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, కాష్యూ లేబర్ అసోసియేషన్ లేబర్ కాలనీ కార్యదర్శి అంబటి ఆనందరావు కోరారు. సమ్మెకు సంబంధించిన నోటీసును అందజేశారు. పరిశ్రమలను నిలిపి వేసి కార్మికులకు అండగా నిలవాలని కోరారు.

## బొగాబంద, బసవసాయి టీడీపీ కమిటీల ఏర్పాటు

**మందస, మే 7(వార్త):** మందస మండలంలోని బొగాబంద, బసవసాయి గ్రామ పంచాయతీలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్యోధన మాట్లాడుతూ పార్టీ పార్టీ అభివృద్ధికి సమయం కేటాయించి పనిచేసి మరింత బలోపేతం చేయాలని కోరారు. బొగాబంద పంచాయతీ అధ్యక్ష, కార్యదర్శులుగా డోల తిరుపతిరావు, కుదాల బాలరాజు, బసవసాయి పంచాయతీ అధ్యక్ష, కార్యదర్శులుగా సవర ఢిల్లీ రావు, సవర అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శు లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తమిరి భాస్కరరావు, డుంకురు తిరుపతి, రట్టి లింగరాజు, రాజాన మహేష్, సవర శంకర్, మంగళ పాత్రో, రత్నాల వరప్రసాద్, దేబాసిస్ పండా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిరిమానోత్సవాలకు రహదారి సిద్ధం చేయాలి

**-అధికారులకు ఎమ్మెల్యే గొండు శంకర్ ఆదేశం**

**శ్రీకాకుళం, మే 7(వార్త) :** రోడ్డుకు అడ్డంగా ఉన్న కేబుల్స్, ఎలక్ట్రికల్ వైర్లు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ వెల్లడించారు. వచ్చే నెల 11వ తేదీ వరకు నిర్వహించనున్న సిరిమానోత్సవాలపై బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ సర్వీసు వైర్లు, సిటీ కేబుల్ వైర్లు ఉండరాదని చెప్పారు. సిరిమానోత్సవాలకు సమయంలో రోడ్డు క్లీనింగ్ కు ట్యాంకర్లతో నీరు ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని చెప్పారు. శానిటేషన్ చేయుటకు సిబ్బంది చాలక పోతే వేరే ప్రాంతం నుండి శానిటేషన్ సిబ్బందిని తెప్పించాలన్నారు. ఆంబులెన్స్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ మళ్ళించాలని, అగ్నిమాపక శాఖ సిద్ధంగా ఉండాలని, శానిటరీ సిబ్బంది, తదితరులు ఉంటారని తెలిపారు. మూడు రోజులు తాగునీరు కొనసాగించాలని కమిటీ సభ్యులు కోరగా కనెక్షన్లకు టేప్ లు వేయించి, టేప్ లకు మోటారు కనెక్షన్లు తొలగించేందుకు అందరూ సహకరించాలని శాసన సభ్యులు చెప్పారు. టేప్ లకు మోటార్లు పెడితే మోటార్లు తీసివేయాలని ఆదేశించారు. కేబుల్స్ రోడ్డు



కు అడ్డంగా ఉండరాదని చెప్పారు. ట్రాఫిక్ 80 అడుగుల రోడ్డు మీదుగా మళ్ళించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ హరికృష్ణకు చెప్పారు. అరసవల్లి వైపు మళ్ళించాలని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన కేబుల్స్, ఎలక్ట్రికల్ వైర్లు మార్చాలన్నారు. శానిటేషన్, తాగునీరు సరఫరా, జంగిల్ క్లియరెన్స్, కాలువలు మరమ్మతులు ఉంటే తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు. లైట్లు లేకపోతే తక్షణమే రీ ప్లేస్ మెంట్ జరగాలన్నారు. ఏదైనా సమస్య వస్తే 20 నిమిషాల్లో హాజరయ్యేటట్లు ఉండాలన్నారు. సిరిమానోత్సవాలకు అగ్నిమాపక శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, తదితర వాటిపై నోడల్ అధికారిని నియమించాలని కమీషనర్ ను ఆదేశించారు. జూన్ 11వ తేదీన భోజనాలకు పోలీసు బందోబస్తు ఏర్పాటుకు సహకారం అందించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ మేరీకేథరీన్, అగ్నిమాపక శాఖ, విద్యుత్, దేవదాయ శాఖ, తదితర శాఖల అధికారులు, ఎస్ ఐ హరికృష్ణ, కమిటీ సభ్యులు నక్క శంకరరావు, డాక్టర్ శివప్రసాద్, మావూరి శేఖర్, జి. పాపారావు, డి. మల్లిబాబు, కల్లేపల్లి సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# హ్యాండ్‌బ్యాగ్ అప్పగింత

**పలాస, మే 7(వార్త):** శ్రీకాకుళం రోడ్ లోని మర్చిపోయిన హ్యాండ్ బ్యాగ్ పలాస జి ఆర్ పి పోలీసులు ఆ ప్రయాణకాలు హ్యాండ్ బ్యాగ్ సురక్షితంగా బుధవారం అందజేశారు. పోలీసుల కథనం మేరకు ట్రైన్ నెంబర్ 07165 పైన ఉన్న ప్రయాణికురాలు సదరు ట్రైన్ లో ప్రయాణం చేస్తూ తన హ్యాండ్ బ్యాగ్ ని ఏ 2 కోచ్ బెర్త్ నెంబర్ 11 లో తలగడ కింద పెట్టి శ్రీకాకుళం రోడ్లో ఆమె దిగిపోయినది. తన యొక్క హ్యాండ్ బ్యాగ్ శ్రీకాకుళం రోడ్డు జి ఆర్ పి సెంట్రీ పీసీ శశి కుమార్ ఫోను ద్వారా పలాస జిఆర్పి వారికి తెలియజేసరు. విషయం తెలుసుకున్న సదరు ట్రైన్ వద్దకు అందుబాటులో ఉన్న హెచ్ సి సోమేష్ ,ఉమెన్ కానిస్టేబుల్స్ భానుమతి, లతా, అనిత గ తక్షణమే ట్రైన్ సమయానికి వెళ్లి చెక్ చేయగా ఫిర్యాదు యొక్క హ్యాండ్ బ్యాగ్ లభించింది. ఆ హ్యాండ్ బ్యాగ్ నందు బంగారు ఆభరణాలు సుమారుగా రెండున్నర తులాలు ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన ఆమెకు తెలియపరిచిన పలాస జిఆర్పి పోలీసులు. హ్యాండ్ బ్యాగ్ ను సురక్షితంగా అప్పగించడంతో అందరూ పిలుచుకున్నారు.

**దొంగతనం కేసులో మూడు నెలలు జైలు శిక్ష**

దొంగతనం కేసులో వకముడి శ్రీనుకు దొంగతనం కేసులో మూడు నెలలు జైలు శిక్ష పోలీసులు తెలిపారు. వైజాగ్ లోనే రైల్వే కోర్టులో రైల్వే కోర్టు మూడు నెలల శిక్ష విధించింది.

# ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, మే 7(వార్త):** స్థానిక శాంతి నికేతన్ స్కూల్లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఠాగూర్ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ డి కృష్ణమూర్తి రెడ్డి సెక్రటరీ ఇందిరా రెడ్డి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె. సి. పూరి, ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, శ్రీధర్, యశోద తదితరులు పాల్గొన్నారు.





# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి




**పలాస, మే 7(వార్త):** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు బుధవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు టైలరింగ్ నేర్చుకోవడం వలన స్వయం ఉపాధి పొందేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగు తుందన్నారు ఈ శిక్షణలో మొత్తం 103 మందికి గాను రెండు బ్యాచ్ లు గా విడదీసి 90 రోజులు పాటు ఉచిత శిక్షణ ఇస్తారని తెలిపారు.

మరో 40 మంది వరకు శిక్షణ నేర్చుకునేందుకు లబ్ధిదారులకు అవకాశం కల్పించవచ్చునని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ వసంత్ కుమార్ , టిడిపి నాయకులు పి విటల్, లోడగల కామేష్ యాదవ్, కుత్తుం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అందవరపు తవిటయ్య వర్ధంతి

**శ్రీకాకుళం, మే 7(వార్త):** శ్రీకాకుళం పొట్టి శ్రీరాములు మార్కెట్లో నిర్మించిన అంధవరపు తవిటయ్య గారి విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తవిటయ్య అడుగుజాడల్లో మార్కెట్‌ని సుందరీకరణ చేసి వ్యాపారస్తులకి సులభంగా వ్యాపారం చేసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మార్కెట్‌తో శ్రీకాకుళంలో మరికొంతమంది ప్రజలు వ్యాపారం చేసుకునే సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంధవరపు సూరిబాబు, కోరాడ హరిగోపాల్, పైడిశెట్టి జయంతి, సంతోష్, ప్రసాద్, రమేష్, భాస్కర్ రావు, కూటమి నాయకులు , వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో స్కామ్స్ ఫుల్ .. స్కీమ్స్ నిల్

**-వైకాపా నాయకుల ఆరోపణ**



**పలాస, మే 7(వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన ఏడాది కావస్తున్న పాలనలో మాత్రం స్కామ్ లు ఫుల్, స్కీమ్ లు నిల్ గా మారిందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు,ఎం పి పి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ,పట్టణ వై కా పా అధ్యక్షుడు శిష్టు గోపి, బత్తిన హేమహేశ్వరరావు లు ఆరోపించారు. కాశీబుగ్గ ప్రగతి భవన్ లో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సి ఎం జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యమైన సచివాయం వ్యవస్థ నుంచి ఎన్నో చారిత్రాత్మిక మార్పులు చేసి చూపించారని తెలిపారు. 40 ఏళ్ల చరిత్ర అనే చెప్పుకునే చంద్రబాబుపాలనలో కుంభకోణాలు కనిపిస్తున్నాయని ఆరోపణలు సంధించారు. గతంలో కేంద్ర విద్యుత్ సంస్థతో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ యూనిట్ ధర రూ.2.49 కు కొనుగోలు చేసి ప్రజలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తే మరో శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన ఈ కూటమి నాయకులు నేడు ప్రేవేటు విద్యుత్ సంస్థ ద్వారా యూనిట్ ధర రూ.4.60 కొనుగోలు చేసి, ప్రజలపై రూ. 2.11 లు అధనపు భారం మోపుతున్నారని ధ్వజమేత్తారు. విద్యుత్ కొనుగోలులో కూడా తమ బినామి కంపెనీలకు అప్పగించి 11 వేల కోట్లు కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అందులో కూడా సీలింగ్ పేరును చేర్చి ధర తగ్గినప్పుడు తగ్గించే విధంగా కాకుండా పెంచుకునే విధంగా చేశారని ఎద్దేవా చేశారు.

కుట్టుమిషన్లు పంపిణీ అంటూ టెండర్లు పిలిచి తమకు అనుకులంగా ఉన్న బినామి సంస్థలు మూడింటిని ఎంపిక చేసి అందులో ఎల్-1గా ఉన్న సంస్థకు ఐదు శాతం ఇచ్చి, చంద్రబాబు బినామి సంస్థలైన ఎల్ 2,3 సంస్థలకు 95 శాతం అప్పగించారని ఆరోపించారు. వాస్తవానికి కుట్టుమిషన్, శిక్షణకు కలిపి 8 వేల రూపాయలు కాగా, 23 వేల రూపాయలు టెండర్లు పిలిచి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హితవు పలికారు.



## ఆహ్లాదకరమైన వాతావరణానికి పార్కుల అభివృద్ధి

**శ్రీకాకుళం, మే 7(వార్త) :** పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి పార్కులను అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యేశంకర్ అన్నారుఅన్నారు. బుధవారం పట్టణ పరిధిలో పుణ్యపు వీధిలో ఉన్న పార్కును , క్రీడా మైదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శంకర్ మాట్లాడుతూ సాయంకాల వేళలో వృద్ధులకు మరియు చిన్నారులకు ఎంతో ఆలా అధికమైన వాతావరణం తెలిపారు. అలాగే పార్కు పరిసర ప్రాంతాలు చక్కగా ఉంచుకొని వ్యాయామాలు మరియు క్రీడలుకు ఉపయోగించుకుని ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్కుకు అహర్నిశలు శ్రమించి పార్కు యొక్క బాధ్యతలు మరియు పార్కు పరిసర ప్రాంతాలు చూసుకుంటున్న సిబ్బందికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## రైతుబజార్‌లో షాపులకు బహిరంగ వేలం

**శ్రీకాకుళం, మే 7(వార్త) :** శ్రీకాకుళంలోని ఇల్లిసిపురం జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించబడిన రైతుబజార్‌లో గల మూడు షాపులను ఒక సంవత్సరం పాటు అద్దెకు కేటాయించేందుకు బహిరంగ వేలం (ఓపెన్ ఆక్షన్) నిర్వహించనున్నారు. ఈ మేరకు సంయుక్త కలెక్టర్ రైతుబజార్ల చైర్మన్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వేలం ఈ నెల 16న నిర్వహించనుండగా, ఆసక్తిగల వ్యక్తులు ఈ నెల 15 మధ్యాహ్నం 1 గంటలోగా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. వివరాల కోసం 7702545514, 9182361328 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

**శ్రీకాకుళం, మే 7(వార్త) :** విప్లవ వీరుడు,మన్యం ప్రజల ఆరాధ దైవం అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాట స్పూర్తిని ఈ సందర్భంగా మనందరం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యం దోపిడిని ఎదుర్కోవడానికి మన్యం ప్రజల,పేదవారుకు అండగా నిలిచి విప్లవ యోధులుగా తయారుచేసి గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చిన విప్లవ వీరుడు అల్లూరి అని, తెల్లదొర్లకు బందీ కాబడి వీర మరణం పొందిన మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి కె.వి.రమణ, వి.వెంకట అప్పారావు, డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఏవో సీ.హెచ్ గోపీనాథ్, పలువురు సిఐలు, ఆర్ఐలు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అల్లూరికి ఘన నివాళులు



**ఎల్ఎన్ పేట, మే 7(వార్త):** లక్ష్మీనర్సుపేటలో బుధవారం రామరాజు ట్రస్ట్ అధ్యక్షుడు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు సీతారామరాజు జీవిత విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సు పేట మండలం నందు ఇంటర్, పదో తరగతి పరీక్షలు నందు ప్రథమ స్థానం పొందిన నందిగాన తేజావతి (లక్ష్మీనర్సుపేట), శిమ్మ జాహ్నవి (కొమ్ముపలస), వారి తల్లి దండ్రులను అభినందించి, సన్మానం చేసి నగదు బహుమతిని అందజేసారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె.త్రినాధులు, ఎంబరాం సర్పంచ్ వి.గోవింద్‌రావు, లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ డా.ఎం.కె.మిశ్రో, మండల పరిషత్ ఎ.ఓ.జి.మల్లేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాసరావు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పలాస, మే 7(వార్త) :** మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు స్పూర్తితో మతోన్మాద ఫాసిజంపై పోరు సల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు పిలుపునిచ్చారు. బుధవారం పలాస మండలం మామిడిపల్లిలో జరిగిన అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. తొలుత ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా కన్వీనర్ సారా జగన్ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేశారు.

ఏఐకేఎంఎస్ నాయకులు జే. అప్పయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాధవరావు మాట్లాడుతూ నేడు దేశానికి ఫాసిజం ప్రమాదంగా మారిందని అన్నారు. దేశంలో ఉగ్రవాదం పుట్టుకకు పాలకుల నిర్లక్ష్యమే కారణమనీ ఉగ్రవాదుల దాడిలో పాలకుల వైఫల్యాలు ఉన్నాయని ఆరోపించారు. కగారు పేరుతో ఆదివాసీలపై సాగుతున్న నరమేధాన్ని ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సారా జగన్ మాట్లాడుతూ బ్రిటి సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజుతో కలిసి పోరాడి అనాడ అనేక మంది ఆదివాసీలు అమరులయ్యారని, నేడు మనదేశంలో పాలకులు ఆ ఆదివాసీలను దుర్మార్గంగా కగార్ పేరుతో చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి. పాపయ్య, పీవైయల్ నాయకులు కే .బాలకృష్ణ , ప్రజా సంఘాల నాయకులు కర్రి అప్పారావు, వంకల దానయ్య , నర్తదానేష, సార నూకయ్య తదితరులు పాల్గొన్నారు.



## మందస గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు



**మందస, మే 7(వార్త):** మందస పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా లైబ్రరీలో వివిధ పోటీలు జరుగుతున్నాయి. బుధవారం విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు టి.జయరాం, గ్రంథాలయం పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల పరిశీలన



**ఇచ్ఛాపురం, మే 7(వార్త):** మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు కస్పామ హంతివీధి రోడ్డు నిర్మాణం 5 లక్షలు ఎంపి లాడ్ నిధులతో జరుగుతున్నాయి. నూతన రోడ్డు పనులను కౌన్సిలర్ ఆశి.లీలారాణితో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షులు దుక్క రామారావు రెడ్డి, దుక్క.తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇటీవలి ఈ పనులను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.

## శాంతినికేతన్ స్కూల్లో అమ్మకు వందనం

**ఇచ్ఛాపురం, మే 7(వార్త):** ఇచ్ఛాపురంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో బుధవారం అమ్మకు వందనం.. పాదాభివందనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వందమంది విద్యార్థుల తల్లులకు విద్యార్థులు చేత వారి తల్లులకు పాదాలు కడిగించి వారి తల్లిదండ్రుల దీవెన లు పొందారు. స్కూల్ చైర్మన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణ మూర్తి రెడ్డి స్కులు సెక్రటరీ ఇందిరా రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు జ్ఞాపి కను అందజేసి సత్కరించారు.విద్యార్థుల తల్లిదండ్రులకు లక్కీ డిప్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే సి పూరి ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, శంకర్, శ్రీధర్, రవి, యశోద, మీనా, స్నేహ, పార్వతి, సరోజినీ పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546